క్లుప్తంగా

విద్యార్థులకు ఆట వస్తువులు, నోట్ బుక్స్ పంపిణీ



ఆట వస్తువులు అందజేస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు

చౌటుప్పల్ : మండల పరిధిలోని కైతాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు మంగళవారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు, మహనీయుల చిత్రపటాలు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు బండిగారి శ్రీధర్ , పిసాటి ఉపేందర్‌రెడ్డి, తగరం వెంకటేష్, శ్రీనివాస్, పర్వతాలు, శంకరయ్య, అనిల్, శ్రీకాంత్, ప్రవీణ్, రాకేష్, బాబు, సన్నిరెడ్డి పాల్గొన్నారు.

శ్మశానవాటిక పనులు పూర్తి చేయాలని వినతి

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో నిలిచిన శ్మశానవాటిక పనులను పూర్తి చేయాలని కోరుతూ పోచంపల్లి శివపుత్ర కాటికాపర సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డికి వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఆయన వెంట ఆ సంఘం అధ్యక్షుడు సంకు నర్సింహ, సొల్లు లింగయ్య, బాబురావు, నాగరాజు, శంకర్ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : మండల బహుజన వలంటరీ ఫోర్స్ నూతన కమిటీని మంగళవారం బహుజన పార్టీ మండల అధ్యక్షుడు బర్రె మహేష్ సమక్షంలో ఎన్నుకున్నారు. వలంటరీ ఫోర్స్ మండల అధ్యక్షుడిగా పొడిచేడు గ్రామానికి చెందిన జిట్ట అరవింద్‌ను , ఉపాధ్యక్షుడిగా ఎడ్ల అజయ్‌ను నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిట్ట మురళీ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

భువనగిరి : వ్యాయామ ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ చేపట్టినందు హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్‌ఏపీడీ, పీఈటీల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల మైదానంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాతి మల్లేశంగౌడ్, భాస్కర్, స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని సుంకిశాలకు చెందిన చెరుకు నర్సింహ ఇటీవల మృతిచెందాడు. పైళ్ల శాలిని వెంకట్ రెడ్డి తన తల్లిదండ్రులు పైళ్ల సత్యనారాయణ రెడ్డి రమణమ్మ జ్ఞాపకార్థం మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పైళ్ల రాజ వర్ధన్ రెడ్డి, చెరకు శివయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి, వరకాంతం రాజేందర్ రెడ్డి, పోలేపల్లి స్వామి, నర్సింహ, బొక్క బుచ్చి రెడ్డి, ఈతాప రాములు, శంకరయ్య, మల్లేశం, ఇంజమూరి రమేష్, జహంగీర్, పోలేపల్లి నర్సింహ, పరిపూర్ణా చారి పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు ..

మండలంలోని ఆరూర్, అక్కంపల్లి, టేకుల సోమారం గ్రామాలకు చెందిన పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం సతి రెడ్డి, దేశిరెడ్డి వీరారెడ్డి, నిమ్మల కృష్ణ,బుర్ర నర్సింహ, సుక్క ముత్యాలు, కోడితాల కర్నాకర్, కొప్పుల బాల రాజు, సుంకిశాల పరమేష్, పోలేపాక నర్సింహ, ఎట్టయ్య, మత్స్యగిరి, అంజయ్య, ప్రభాకర్, పాండు, వంశీ పాల్గొన్నారు.

ఘనంగా సీత్లా పండుగ



సీత్లా వేడుకలో పాల్గొన్న గిరిజనులు

బొమ్మలరామారం: మండలంలోని మైలారం తండాలో మంగళవారం సీత్లా పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీత్లా భవాన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరియా, లంబాడీ హక్కుల పోరాట సమితి యూత్ జిల్లా ఉపాధ్యక్షుడు దీరావత్ రమేష్ నాయక్, శ్రీ రాములు నాయక్, బాలాజీ, కోటేష్, గోపాల్, రాములు, శ్రీను, హరియా నాయక్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు

సాక్షి నెట్‌వర్క్ : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం తలపెట్టిన చలో హైదరాబాద్ ధర్నాకు వెళ్లకుండా జిల్లా వ్యాప్తంగా పంచాయతీ కార్మికులను, సీఐటీయూ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరన్నారు.

తల్లిపాలే అమృతం

- రేపటి నుంచి తల్లిపాల వారోత్సవాలు
- గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించనున్న అధికారులు

భువనగిరిటౌన్: నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయి. పుట్టిన వెంటనే బిడ్డకు గంటలోపు ముర్రుపాలు పట్టిస్తే రోగ నిరోధక శక్తి కలిగేలా చేస్తాయి. ఈమేరకు అవగాహన కల్పించేందుకు ఆగస్టు 1వ తేదీ నుంచి తల్లిపాల వారోత్సవాలు నిర్వహించనున్నారు. వారం రోజుల పాటు ఈ వారోత్సవాలు కొనసాగించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో సీడీపీఓలు, సూపర్‌వైజర్లు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహణపై సమావేశం ఏర్పాటు చేశారు. తల్లిపాల విశిష్టతను తెలిపే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని సీడీపీఓలు సూపర్‌వైజర్లకు సూచించారు.

కార్యక్రమాల నిర్వహణ ఇలా..

- వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాధాన్యాన్ని బాలింతలకు వివరిస్తారు. పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పిస్తారు.



జిల్లా సంక్షేమ కార్యాలయంలో సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

- 7 నుంచి 9 నెలల గర్భిణుల ఇళ్లకు వెళ్లి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తారు.
- బాలింతలు, గర్భిణులకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు పుస్తకంలో వివరాలు నమోదు చేస్తారు.
- ఆరు నెలల్లోపు చిన్నారులకు తల్లిపాలు అందుతున్నాయా? లేదా? అని తెలుసుకుంటారు.
- అంగన్‌వాడీ సిబ్బంది ఇంటింటికీ తిరిగి 7 నుంచి 24 నెలల పిల్లలకు తల్లిపాలతోపాటు అదనంగా ఆహారం ఇవ్వాలని సూచిస్తారు.
- సమతుల ఆహారం తయారీపై అవగాహన కల్పిస్తారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి

బిడ్డకు సరిపడా పాలు ఉండాలంటే గర్భిణిగా ఉన్నప్పుడే పౌష్టికాహారం తీసుకోవాలి. పాలు, చేపలు, గుడ్లు, పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలి. ఈనెల 8వ తేదీ వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడంతోపాటు, గ్రామాల్లో ర్యాలీలు నిర్వహిస్తాం.

– కేవీ కృష్ణవేణి, జిల్లా సంక్షేమ అధికారిణి

రామన్నపేటలోనే సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట : రామన్నపేటలోనే సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సబ్‌కోర్టు ఏర్పాటుకు గత ప్రభుత్వ హయాంలోనే భూమిని సేకరించి అప్పగించిందన్నారు. రూ. 2లక్షల రుణాలను ఏకకాలంలో మాఫీ చేయాలని, రైతు భరోసా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రశ్నిస్తే ప్రతిపక్షాలపై ఎదురుదాడి చేస్తుందని ఆరోపించారు. గ్రామపంచాయతీలకు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆయనవెంట పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్, బలరాం, వేమవరపు సుధీర్‌బాబు, మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, పున్న వెంకటేశం, మిర్యాల మల్లేశం, సంతోష్, రేఖ యాదయ్య, ఎస్‌కే చాంద్, ఎండీ ఆమేర్, గర్దాసు విక్రం, ఆవుల నరేందర్, పైళ్ల ప్రతాప్‌రెడ్డి, రామిని లక్ష్మన్, అల్లయ్య, మేడి రాజు, అమరేందర్‌రెడ్డి, కోటమ్మ పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

భువనగిరి క్రైమ్ : బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎండీ.ఇస్మాయిల్ వర్ధంతి సందర్భంగా బుధవారం కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బబ్బూరి హరినాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని జిల్లా జడ్జి జయరాజ్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.

పలు గ్రామాల్లో కేంద్ర ఎకానమీ బృందం సర్వే

రాజాపేట: మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో మంగళవారం కేంద్ర బృందం సభ్యులు సర్వే నిర్వహించారు. కేంద్ర సెక్రటేరియట్ అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు ప్రతీక్, కుమార్, కుల్‌దీప్, వికాస్‌మోహన్‌రాం, వినీత్‌గుప్తలు గ్రామంలోని రైతుల వ్యవసాయ క్షేత్రాలు, అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి రైతులకు వర్తించే ప్రభుత్వ పథకాలు, రుణమాఫీ, పంటల వివరాలు, మార్కెటింగ్ వంటి అంశాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ కిషన్, ఆర్‌ఎస్‌బీ ఏఈ భరత్ పాల్గొన్నారు.

మల్లాపురంలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్‌కు సంబంధించిన ట్రైనీ అధికారులు మంగళవారం పర్యటించారు. ప్రజల జీవన విధానం, వ్యవసాయ రంగం పనితీరు, ప్రభుత్వ పథకాల అమలు, విద్యుత్ వినియోగంపై క్షేత్రస్థాయిలో తెలుసుకున్నారు. కార్యక్రమంలో అంకిత మౌర్య, సాక్షి ప్రియ, కుమారి స్వీటీ, తమన్న, ఎంపీడీఓ నవీన్‌కుమార్, ఎంపీఓ ఖలీల్ ఉన్నారు.

వర్టూర్‌లో..

మోటకొండూర్: మండలంలోని వర్టూర్ గ్రామంలో



రాజాపేట : దూదివెంకటాపురం గ్రామంలో మొక్కలు నాటుతున్న కేంద్ర బృందం సభ్యులు

కేంద్ర ఎకానమీ సర్వే బృందం అధికారులు మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజల జీవన ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యుత్ వినియోగం, సమాచార వ్యవస్థ, వ్యవసాయంలో అవలంబిస్తున్న నూతన విధానాలు అడిగి తెలుసుకున్నారు. వారిలో పౌర విమానాల శాఖ అధికారి రోమన్ కుమార్, వ్యయ మంత్రిత్వ శాఖ అధికారి రాహుల్ కుమార్, హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ అధికారి కున్వర్ దీప్‌సింగ్, షిప్పింగ్ మంత్రిత్వశాఖ అధికారి కమ్లేష్ కుమార్ మీనా, టెలికమ్యూనికేషన్ అధికారి ఓం ప్రకాష్ ఓజూహా, సెక్రటరీ బాల్ద భవాని తదితరులు ఉన్నారు.

జీఓ నం.50ను రద్దు చేయాలని నిరసన



కోర్టు ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చౌటుప్పల్ : చౌటుప్పల్ కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన సబ్‌కోర్టును రామన్నపేటకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం.50ను వెంటనే రద్దు చేయాలని చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చౌటుప్పల్‌లోనే సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేపట్టిన నిరసన మంగళవారం కొనసాగింది. ఇందులో భాగంగా న్యాయవాదులు విధులను బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసులు అధికంగా ఉన్న చోటనే సీనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రతినిధులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, మహిపాల్‌రెడ్డి, స్వాతి, జక్కర్తి శేఖర్, ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, తడక భిక్షపతి, పిట్టల భిక్షమయ్య, ఎస్‌ఆర్.భిక్షపతి, నర్సింహా రెడ్డి, వెంకటయ్య, పరమేష్, రవీందర్, శ్రీకాంత్, ఖయ్యాంపాష, జంగయ్య, శ్రీశైలం, సత్యనా రాయణ, జ్యోతి, భరత్, శంకర్‌తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు నిలిపివేయాలి

– ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వా రి ఆలయ అర్చకులు, ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కోరారు. బ దిలీల సమస్యలపై మంగళవారం ఆయన అసెంబ్లీలో ప్రస్తావించారు. ప్రస్తుతం విద్యా సమయం సగానికి వచ్చిందని, దీంతో ఉద్యోగుల పిల్లలకు ఇబ్బందులు ఎదురవుతా యని పేర్కొన్నారు. అదేవిధంగా అవినీతికి పాల్పడిన అధికారులు, ఉద్యోగులను తొలగించాలన్నారు. ఆలయాన్ని నమ్ముకొని సేవ చేస్తున్న నాయీ బ్రాహ్మణులు, రజకులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. కొమురవెల్లి ఆలయానికి సంప్రదాయంగా వస్తున్న గొల్ల కురుమలనే చైర్మన్‌గా నియమించాలని పేర్కొన్నారు. తపాసుపల్లి రిజర్వాయర్ నుంచి రాజాపేట, ఆలేరు ప్రాంతాలకు నీటిని అందించాలని, దేవాదుల ఎత్తిపోతల నుంచి ఆర్‌ఎస్ ఘన్‌పూర్ మెయిన్ కెనాల్ మీదుగా నవాబుపేట పేట్ రిజర్వాయర్ నుంచి గుండాల మండలానికి వచ్చే క్రమంలో కాల్వలు సరిగ్గా లేవని, వీటి మరమ్మతులకు రూ.160కోట్లు కేటాయించాలని కోరారు. ప్రజల కోరిక మేరకు ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

చేనేత సమస్యలపై గళమెత్తిన ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట : చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ సమావేశాల్లో మంగళవారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో పోచంపల్లిలో టెక్స్‌టైల్ పార్కు ప్రారంభిస్తే వెల్లంకి, సిరిపురం, బోగారం గ్రామాలకు చెందిన రెండువేల మంది చేనేత కార్మికులు పదేళ్లపాటు ఉపాధి పొందారని గుర్తు చేశారు. అనంతరం టెక్స్‌టైల్ పార్కు కనుమరుగైందని సభ దృష్టికి తీసుకొచ్చారు. త్రిఫ్ట్ ఫండ్ పథకానికి జియో ట్యాగింగ్ పెట్టడం వల్ల కొందరికే ఉపయోగపడిందన్నారు. వెల్లంకిలో రూ 20 కోట్లు, సిరిపురంలో రూ 8కోట్లు, బోగారంలో రూ 6 కోట్ల, పోచంపల్లిలో రూ 20కోట్ల విలువైన చేనేత వస్త్రాలు నిల్వ ఉన్నాయని తెలిపారు. వాటిని ప్రభుత్వం కొనుగోలు చేసి హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లుగా ఇస్తే ఉపయోగకరంగా ఉంటుందని, కార్మికులకు పని దొరుకుతుందన్నారు. పోచంపల్లి పట్టుచీరకు పేటెంట్ ఉన్నప్పటికీ గుజరాత్‌కు చెందిన జ్యోతి కాటన్ అనే కంపెనీ అదే డిజైన్ ప్రింట్ చేస్తూ రూ.300 నుంచి రూ1500 లకు అదే మార్కెట్‌కు తీసుకురావడం వల్ల పట్టు చీరలు తయారుచేసే రంగం కుదేలైందని, వారికి ఆత్మహత్యలు తప్ప మరొక మార్గం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టుచీరల పేటెంట్ హక్కు కాపాడాలని, డిజైన్ కాపీకొట్టే జ్యోతి కాటన్స్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. రైతు రుణమాఫీ మాదిరిగానే చేనేతలకు సంబంధించిన రూ.50 వేల కోట్ల రుణాలను మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చేనేత సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, వస్త్ర నిల్వలు కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

యాదగిరిగుట్ట: మానవ అక్రమ రవాణాను అరికట్టాలని బాలల సంక్షేమ సమితి చైర్‌పర్సన్ బండారు జయశ్రీ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం మహిళా శిశు సంక్షేమ శాఖ సౌజన్యంతో పీస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పరిచయం లేని వ్యక్తులతో మాట్లాడి..ప్రలోభాలకు లొంగిపోవద్దన్నారు. ఏహెచ్‌టీయూ (యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్) రాచకొండ సీఐ చంద్రబాబు మాట్లాడుతూ. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పీస్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కొక్కల కొండ నిమ్మయ్య, జిల్లా బాలల పరిరక్షణ అధికారి పులుగుజ్జు సైదులు, సీడబ్ల్యూసీ కమిటీ సభ్యులు



మాట్లాడుతున్న బండారు జయశ్రీ

మల్లేష్, ఇస్తారి, రుద్రమ దేవి, చైల్డ్ హెల్ప్ లైన్ కో–ఆర్డినేటర్ మాటూరి దశరథ, తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్ జెండర్ వెల్ఫేర్ బోర్డ్ మెంబర్ రచన. సీపీసీఎల్ కన్వీనర్ సలీం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సాయన్న, మన్మథ, సుపర్వైజర్ జంగమ్మ, ఎస్‌ఎస్ ఎస్‌డబ్ల్యూ సంస్థ ప్రతినిధి రాజేశ్వరి పాల్గొన్నారు.

మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి



మాట్లాడుతున్న బండి జంగమ్మ

యాదగిరిగుట్ట: యాదాద్రి దేవస్థానంలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన మహిళా సమాఖ్యా మండల జనరల్ బాడీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన రూ.2500 పథకాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. యా దాద్రి కొండపైన అర్హతను బట్టి మహిళలకు 50శాతం ఉద్యోగాలు కల్పించాలన్నారు. సమావేశంలో మండల అధ్యక్షురాలు ఆరె పుష్ప, మూనుకుంట్ల నర్సమ్మ, మద్దూరి భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి, ఉపేంద్ర, భువనగిరి లలితా, పద్మ, నంద కావ్య, సుంకరి వీరమణి, అచ్చిన నాగమణి, పద్మ, కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని వినతి

భువనగిరిటౌన్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ హనుమంతు కే. జెండగేకు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థ ఎన్నికలు జరపాలన్నారు. బీసీ విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బండారు విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, చంద మహేందర్, వట్టిపల్లి శ్రీనివాస్, బలరాం, కృష్ణ పాల్గొన్నారు.

గిరిజన వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని..

గిరిజన వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పరిష్కరించాలని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, బానోత్ శంకర్ నాయక్, అశోక్, బాల్య నాయక్, బిచ్చ నాయక్, గణేష్ నాయక్ పలువురు నాయరకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో మండల విస్తృత కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆగస్టు 5న సీపీఐ ఆధ్వర్యంలో ఒకరోజు ఉపవాస దీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సత్తయ్య, చెక్క వెంకటేష్, కనక య్య, జానమ్మ, ప్రవీణ్, ఆంజనేయులు, శ్రీని వాస్‌రాజు, రవి, మల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రాజాపేట : నేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు నేత కార్మికులు మంగళవారం తహసీల్దార్ దామోదర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, నారాయణ, నరహరి, శేఖర్, ఉపేందర్, శ్రీరాములు, రాజు, నర్సింహులు, నర్సింగరావు, భిక్షపతి, జగన్నాథం, చిరంజీవులు పాల్గొన్నారు.

సదరం క్యాంపులో దివ్యాంగుల తిప్పలు

భువనగిరి : సదరం క్యాంపునకు వచ్చే దివ్యాంగులకు తిప్పలు తప్పడం లేదు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో సదరం క్యాంప్‌లో భాగంగా మంగళవారం శారీరక వికలాంగులు, కంటి లోపం ఉన్న వారు పరీక్షలు నిర్వహించుకునేందుకు ఆస్పత్రికి ఉదయమే వచ్చారు. క్యాంప్‌కు హాజరైన దివ్యాంగులకు కనీసం నీటి సౌకర్యం, కూర్చునే సదుపాయం లేక పోవడంతో గంటల తరబడి నిలబడాల్సిన పరిస్థితి నెలకొంది. వైద్యులు ఆలస్యంగా రావడంతో దివ్యాంగులు ఇబ్బందులు పడ్డారు.



వైద్యుడి గది వద్ద నిలబడి ఉన్న దివ్యాంగులు

రెండో విడత రుణమాఫీపై సంబరాలు



వలిగొండ : సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు, రైతులు



రామన్నపేట : రైతువేదికలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షిస్తున్న రైతులు

వలిగొండ : రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల చేయడంపై మంగళవారం మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద టపాసులు పేల్చి, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తి రెడ్డి, నూతి రమేష్, గరిసె రవి, బత్తిని సహదేవ, పబ్బు సురేందర్, చిలుగురి సత్తిరెడ్డి, రాములు, ఖుర్షీద్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ విడుదల కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, అధికారులు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో ఏఈఓలు ముప్పిడి అశోక్, తుంగ గోపినాథ్, అంబటి లక్ష్మయ్య, దండెబోయిన పర్వతాలు, మోతె మణికంఠరెడ్డి, రచ్చ సరిత, దొండ సోమయ్య, సుంకరి భూపాల్, రైతులు దండ బోయిన వెంకటేశ్వర్లు, కన్నెబోయిన లింగయ్య, పొట్టిపాక లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): రెండో విడత లక్షన్నర రూపాయల రుణమాఫీ విడుదల కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతులు, అధికారులు సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించారు. కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని విన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్‌గుప్తా, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్‌తో పాటు ఏఈఓలు సరిత, మనిషా, క్రాంతి, సౌమ్య పాల్గొన్నారు.

రామన్నపేట : రెండో విడత రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలో రైతువేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాధికారులు వెంకన్న, శ్రీనివాస్, క్రిష్ణ, కిరణ్, పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్‌దే

భూదాన్‌పోచంపల్లి : రైతులకు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దేశ్‌ముఖి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, కాంగ్రెస్‌పార్టీ మండల ప్రధానకార్యదర్శి తోట శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాశ్‌రెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశం, తోట బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు జక్కల శంకర్‌యాదవ్, మహిపాల్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు కృషి



పారిశుద్ధ్య సామగ్రి అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. రామాంజులరెడ్డి అన్నారు. నూతనంగా కొనుగోలు చేసిన పారిశుద్ధ్య పరికరాలను మంగళవారం పారిశుద్ధ్య కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగు పరిచేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే ‘డయల్ యువర్ చైర్మన్’

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసమే డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి. రామాంజుల రెడి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన వీఆర్‌ఏల సంఘం నాయకులు

మోత్కూరు : వీఆర్‌ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వీఆర్‌ఏల సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి వీరన్న ఆధ్వర్యంలో పలువురు వీఆర్‌ఏలు మంగళవారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కానుకుంట్ల యాదగిరి, కె.మత్స్యగిరి, కుమార్, పులేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రైటింగ్ పోటీలు

మోత్కూరు : మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్ (బిఐఎస్) ఆధ్వర్యంలో మంగళవారం స్టాండర్డ్ రైటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. విజేతలకు మొదటి బహుమతి రూ.1000, సెకండ్ బహుమతి రూ.500, మూడో బహుమతి రూ.300లను ప్రధానోపాధ్యాయులు గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ అంబురాథోడ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, బిఐఎస్ ప్రతినిధులు శకుంతలారెడ్డి, గణిత ఉపాధ్యాయుడు రవీందర్‌రెడ్డి, ఆర్గనైజర్ వెంకటాచారి పాల్గొన్నారు.

‘మండల ఏర్పాటుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది’

రాజాపేట : రఘునాథపురం గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ అన్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మండల ఏర్పాటు పై అఖిలపక్ష నాయకులకు సమాచారం లేకుండా బీఆర్‌ఎస్ సమావేశాన్ని నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు మండల ఏర్పాటు విస్మరించి నేడు కావాలనే బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం తగదన్నారు. ఈ సమావేశంలో గ్రామశాఖ అధ్యక్షుడు బింగి రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బల్ల యాదేష్, నాయకులు కటుకం ప్రశాంత్, గణేష్, మురళి, వెంకటేష్, పోచయ్య, గణేష్, శివ, మధు, అశోక్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డులు ఇవ్వాలి

భువనగిరి క్రైమ్ : కోర్టులో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరుతూ కోర్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కోర్టు ఏఓ రాంకోటి, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.వెంకట్ రెడ్డి, వేణు గోపాల్, చంద్రిక, అనిల్, ఎం.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన



డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్, కంపెనీ ప్రతినిధులు

సాక్షి ఎఫెక్ట్..

మోత్కూరు : జూన్ 25న సాక్షి దిన పత్రికలో ఆచరణలోకి రాని బయోమైనింగ్ అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి స్పందించిన మహారాష్ట్రకు చెందిన సాగర్ మోటార్ ఏజెన్సీ కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు మోతిలాల్, వినయ్‌రాజులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్‌తో కలిసి డంపింగ్ యార్డును పరిశీలించారు. డంపింగ్‌యార్డులో నిలిచిపోయిన బయో మైనింగ్ పనుల ప్రక్రియను పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ శ్రావణ్‌కుమార్ ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి

మోత్కూరు : గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాంపాక నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో ఆగస్టు 2న సెక్రటేరియట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలపడంతో తాజా మాజీ సర్పంచ్‌లు అయోమయంలో పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన కార్యక్రమానికి తాజా మాజీ సర్పంచ్‌లు తరలిరావాలని కోరారు.